సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

పొరపాట్లకు తావివ్వొద్దు

ములుగు అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

ములుగురూరల్, ఫిబ్రవరి 7 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పాదర్శకంగా విధులు నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన పీవో, ఏపీవోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్నికల సంఘం జారీ చేసిన పీవో హ్యాండ్ బుక్‌ను బాగా చదవాలని, పీవో, ఏపీవోలకు కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. అలాగే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఆరోగ్యవంతమైన పిల్లలను సమాజానికి అందించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్మీడియట్, బీసీ వెల్ఫేర్ ఎస్సీ, ట్రైబల్, మైనార్టీ వెల్ఫేర్స్, ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు జరిగే నులి పురుగు నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. సమావేశాల్లో ఆర్డీవో వెంకటేశ్, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, సూపరింటెండెంట్ శివ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు, ఎన్నికల శిక్షకులు పాల్గొన్నారు.

నంది విగ్రహం మండపం వద్ద శ్రీలంక టూర్ ఆపరేటర్లు

రామప్పలో శ్రీలంక టూర్ ఆపరేటర్లు

వెంకటాపూర్, ఫిబ్రవరి 7 :ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శ్రీలంకకు చెందిన 15 మంది టూర్ ఆపరేటర్లు శుక్రవారం సందర్శించారు. తెలంగాణ పర్యాటక శాఖ, శ్రీలంక ఎయిర్‌లైన్స్ ఆధ్వర్యంలో వారం రోజులు పాటు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన నాగార్జునసాగర్, నాగార్జునకొండ, బుద్ధవనం, నేలకొండపల్లి, వరంగల్ కోట, వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయం, రామప్ప, లక్నవరం, హైదారాబాద్‌లోని కట్టడాలను సందర్శిస్తున్నారు. ఈ క్రమంలో రామప్పకు వచ్చిన వారికి పూజరులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళలోని ప్రత్యేకతలను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రామప్ప శిల్పకళ అద్భుతంగా ఉందన్నారు. త్వరలో తెలంగాణకు, రామప్పకు శ్రీలంక నుంచి టూరిస్టులను తీసుకొస్తామని తెలిపారు. వారి వెంట టూరిజం అధికారులు సాయిరామ్, శ్రీలంక ఎయిర్‌లైన్స్ అధికారి శ్రీనాథ్ ఉన్నారు.

ఇసుక లారీల ప్రమాదాలను అరికట్టాలి

మహదేవపూర్, ఫిబ్రవరి 7 : మండలంలో ఇసుక లారీల ప్రమాదాలను అరికట్టాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అమీన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో మాట్లాడారు. ఇసుక లారీలతో ప్రజలు ప్రాణాలను గుప్పింట్లో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. గతంలో టీజీఎండీసీ ఆధ్వర్యంలో పోలీస్ పర్యవేక్షణలో గ్రామ యువకులు విధులు నిర్వర్తిస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారన్నారు. గతంలో మాదిరిగానే గ్రామంలోని యువకులను నియమించి ప్రమాదాలు జరగకుండా చూడాలని జిల్లా ఉన్నాతాధికారులను కోరారు. మండలాధ్యక్షుడు ముజాహిద్ ఖాన్, ఉపాధ్యక్షుడు అహ్మద్ ఖాన్ ఉన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్ (కాళేశ్వరం), ఫిబ్రవరి 7 : కాళేశ్వరముక్తీశ్వర ఆలయంలో ప్రారంభమైన మహా కుంభాభిషేకం కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాళేశ్వరంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌తో కలిసి ఆయన పర్యవేక్షించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ వద్ద స్నాన ఘట్టాలను పరిశీలించారు. భక్తుల వాహనాలు గోదావరి ఘాట్ వద్దకు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాలకు మళ్లించాలపాని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. నది వద్ద భక్తులు లోపలికి వెళ్లకుండా చూడాలని, గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు సుమారు 70 మంది కార్మికులతో ప్రత్యేక పరిశుభ్రత చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట డీపీవో నారాయణరావు, మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఈవో మహేశ్, పీఆర్ డీఈఈ సాయిలు, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పుష్కర ఘాట్ వద్ద వసతులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పలిమెల /మహదేవపూర్, ఫిబ్రవరి 7: మండలంలోని పోలింగ్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు పెరిగినందున అడిషనల్ కలెక్టర్ పరిశీలించి వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీలంపల్లి, పంకెన, పలిమెలతో పాటు మహదేవపూర్ మండల పరిధిలోని సూరారంలో జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా సిబ్బందికి ఆమె అవగాహన కల్పించారు. ఆమెవెంట ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఏఎన్ఎం శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

పంకెన పాఠశాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్



పూట్ ఫారమ్ ప్రధాన పూజారితో బీఆర్ఎస్ నాయకులు

సమ్మక్క-సారలమ్మకు ఘనంగా పూజలు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 7 : మండలంలోని చల్వాయి గ్రామ పంచాయతీ పరిధి ఫూట్ ఫారమ్‌లో జరుగుతున్న సమ్మక్క–సారలమ్మ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించారు. శుక్రవారం ఆలయ పూజారి ఈసం సమ్మయ్య నేతృత్వంలో భక్తులు పూజలు నిర్వహించగా వారికి ప్రసాదంతో పాటు కుంకుమ, బెల్లం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంత రాజుగౌడ్, ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్యా జంపన్న తల్లులను దర్శించుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్, నాయకులు పూర్ణచందర్, బొల్లం ప్రసాద్, బొడిగె రఘువీర్, ఏనుగుల సాంబశివ రావు, రాజు, విక్రమ్‌యాదవ్ ఉన్నారు.

ప్రమాద సమయాల్లో అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : ప్రమాద సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఎన్ఆర్‌డీఎఫ్ టీం కమాండర్ ఇన్‌స్పెక్టర్ సుశాంత్‌కుమార్ బెహ్రా అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్కూల్ సేఫ్టీ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఈవో ఎం రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ రిలీఫ్ ఆపరేషన్లు నిర్వహించే విధానాన్ని విద్యార్థులకు ఎన్ఆర్‌డీఎఫ్ టీం కమాండర్ ఇన్‌స్పెక్టర్ సుశాంత్‌కుమార్ బెహ్రా వివరించారు. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు చేసే సేవలపై అవగాహన కల్పించారు. స్థానికంగా లభించే వివిధ రకాల వస్తువులతో నీటిలో మునిగి పోకుండా కాపాడే వివిధ రకాల పనిముట్లను విద్యార్థులతో తయారు చేయించారు. గృహాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే నివారణ చర్యలు చేపట్టేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ ప్రసన్న కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజనేతరులకు ఇసుక తవ్వకాల అనమతులు ఇవ్వొద్దు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 7 : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇసుక తవ్వకాల అనుమతులు ఇవ్వొద్దని ఇసుక సొసైటీల అధ్యక్షుడు ఈసం రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం వివిధ మండలాలకు చెందిన ఇసుక సొసైటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు ఇసుక తవ్వకాల అనుమతులు ఇవ్వడం వల్ల గిరిజన సొసైటీలు నష్టపోతున్నాయని తెలిపారు. వాజేడు, వెంకటాపురం, మంగపేట, ఏటూరునాగారం మండలాల్లోని అధికారులు యథేచ్ఛగా ఇసుక తవ్వకాల అనుమతులు ఇవ్వడం గిరిజన చట్టాలకు విరుద్ధమన్నారు. ఇసుక క్వారీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. మంగపేట మండలంలోని బోరునర్సాపురం, వాడగూడెం పట్టా భూముల ఇసుక మేటల పేరుతో గిరిజనేతరులు అనుమతులు లేకుండా ఏజెన్సీ సంపదను తరలిస్తున్నట్లు వాపోయారు. రామణక్కపేట సొసైటీకి ఈసీ అనుమతి లేకున్నా ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దబ్బకట్ల సుమన్, బుచ్చయ్య, వట్టం సుభద్ర, గవిడి, నాగబాబు, నర్సింగరావు, భరత్ పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ తరలింపును నిలిపివేయాలి

వాజేడు, ఫిబ్రవరి 7 : మండలకేంద్రంలోని సర్వే నెంబర్ 2/6,14/3/34/2,2/5,1/4 లలో గ్రావెల్ తవ్వకాలకు అనుమతి తీసుకొని పరిధి దాటి అదనంగా అక్రమంగా గ్రావెల్‌ను తీసి ఏటూరునాగారం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న గుత్తేదారు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై కలెక్టర్, మైన్స్ ములుగు ఏడీ, మంత్రులు, ఐటీడీఏ పీవో, ఆర్డీవోకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీఎస్ఎన్ రాజు (విక్రాంత్), బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్షం నాయకులు

పెనుమల్లు రామకృష్ణారెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు జెజ్జరి దామోదర్‌రావు, గుగ్గిళ్ల దేవయ్య పాల్గొన్నారు.

గోవిందరాజుల ఆలయాన్ని సందర్శించిన ఆర్డీవో

ఏటూరునాగారం, ఫిబ్రవరి 7 : మండలంలోని కొండాయి గోవిందరాజుల ఆలయాన్ని శుక్రవారం ఆర్డీవో వెంకటేశ్ సందర్శించారు. సారలమ్మ ప్రధాన పూజారి, మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, పూజారుల బృందంతో కలిసి గద్దెల వద్దకు వెళ్లి దర్శనం చేసుకున్నారు. అనంతరం అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. స్థానిక పాఠశాలను తనిఖీ చేశారు. తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీవో కుమార్, ఐటీడీ ఏవో రాజ్‌కుమార్ ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రజలకు వ్యతిరేకం

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమనంగా ఉందని, ఇది దేశ అభివృద్ధికి శాపంగా మారనుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపల్లి నాగయ్య అన్నారు. శుక్రవారం వ్యకాస ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రామిక భవన్‌లో విస్తృత సమావేశం జరుగగా నాగయ్య హాజరై మాట్లాడారు. గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆధీనంలో భూమిని రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పంచితే ఒక్కొక్క కుటుంబానికి ఐదు ఎకరాలు వస్తుందన్నారు. ప్రమాదకరమైన విధానాలు కలిగిన ఈ బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సంఘం జిల్లా కార్యదర్శి పాలెం చిన్న రాజేందర్, జిల్లా నాయకులు గట్టు శంకర్, రాజలింగు, కోడం శంకర్, ఆర్ రమ, అశోక్, రాజమణి, వావిళ్ల రమ పాల్గొన్నారు.

కోటగుళ్లలో విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర

గణపురం, ఫిబ్రవరి 7 : భూపాలపల్లి మండలం నందిగామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా శుక్రవారం కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారికి కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల చరిత్రను వివరించారు. ఆలయ నిర్మాణం శిల్ప సంపదపై అవగాహన కల్పించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫొటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. వారి వెంట హెచ్ఎం బండి రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

భిక్షపతికి రూ.15 వేల ఆర్థిక సాయం

వాజేడు, ఫిబ్రవరి 7 : మండలంలోని కొంగాల జీపీ పరిధి జగన్నాథపురం గ్రామానికి చెందిన సుగంధం భిక్షపతికి శుక్రవారం దాతలు ఆర్థిక సాయం అందజేశారు. వివరాలిలా ఉన్నాయి.. భిక్షపతి అనారోగ్యంతో కొంత కాలంగా బాధపడుతున్నాడు. వెన్నుపూసలో ఇబ్బంది ఉందని, ఆపరేషన్‌కు రూ.లక్ష ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో ఆపరేషన్ చేయించుకునే స్థోమతలేక భిక్షపతి ఇంటి వద్ద కర్ర సాయంతో నడుస్తున్నాడు. ఇది చూసి మనోవేదనకు గురైన అతడి తల్లి ఇటీవల హైబీపీతో మృతిచెందింది. ఆమె ఖర్మలకు వచ్చిన అతడి పదో తరగతి స్నేహితులు రూ.11 వేలు వైద్య ఖర్చుల కోసం గురువారం అందజేశారు. శుక్రవారం 'నమస్తే తెలంగాణ'లో 'స్నేహితుడి వైద్యం కోసం ఆర్థిక సాయం' కథనం వెలువడింది. గతంలో ఇదే గ్రామంలో నివాసం ఉండి ప్రస్తుతం ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలంలో ఉంటున్న మందపాటి రమేశ్ దీనిని ఫేస్ బుక్ ద్వారా చూసి వైద్య ఖర్చుల కోసం రూ.10 వేలు భిక్షపతికి అతడి స్నేహితుడు ముడిగా తిరుపతియాదవ్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన ఫొటో గ్రాఫర్ కుప్ప సాంబశివరావు సైతం రూ.5వేలు అందజేశారు. మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని భిక్షపతి, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

వైద్యఖర్చులకు రూ.5వేల నగదు అందజేస్తున్న సాంబశివరావు

పేదలను బలి తీసుకుంటున్న ప్రభుత్వం

తాడ్వాయి, ఫిబ్రవరి 7 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో నిరుపేదలను బలితీసుకుంటుందని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పథకాల ద్వారా లబ్ధి పొందాల్సింది పోయి ప్రజలు ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసభల పేరుతో కాలయాపన చేస్తూ పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుంచి ఆటో డ్రైవర్లు, రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయన్నారు. నాగేశ్వర్‌రావుది ప్రభుత్వ హత్యే అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

20 లీటర్ల గుడుంబా స్వాధీనం

వాజేడు, ఫిబ్రవరి 7 : మండలంలోని పేరూరులో శుక్రవారం ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పర్షిక నర్సింహారావు ఇంటి పరిసరాల్లో పోలీసులు తనిఖీ చేయగా 20 లీటర్ల గుడుంబాను గుర్తించి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, సాంబమూర్తి, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, మారేశ్, ఆనంద్ పాల్గొన్నారు.

ఏటూరునాగారంను మున్సిపాలిటీగా ప్రకటించాలి

ఏటూరునాగారం ఫిబ్రవరి 7 : ఏటూరునాగారం గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా ప్రకటించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ జాడి రామరాజు నేత కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు వినుకొల్లా చక్రవర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగగా ఆయన హాజరై మాట్లాడారు. మంత్రి సీతక్క ఏటూరునాగారం ప్రజలపైన పక్షపాత ధోరణి వీడి పంచాయతీని మున్సిపాలిటీగా ప్రకటించాల్సారు. లేకపోతే ఫిబ్రవరి 21న పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ధర్నా, రాస్తారోకో చేస్తామన్నారు. సమావేశం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు గండేపల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్దన్, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

ములుగురూరల్, ఫిబ్రవరి 7 : ములుగు జిల్లా కేంద్రంలోని సాధన హై స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు శంకరయ్య, ప్రణీత్, వెంకట్రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 7 : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వర్‌రావు కుటుంబాన్ని శుక్రవారం నేతకాని కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కావిరి చిన్నికృష్ణ, ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య మాట్లాడారు. మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డీకొండ నర్సింగరావు, సమ్మయ్య, నారాయణ, బక్కయ్య, రమేశ్, రాజబాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనపై అవగాహన

వాజేడు, ఫిబ్రవరి 7 : స్థానిక పీహెచ్‌సీ వద్ద వాజేడు, పేరూరు పీహెచ్‌సీల వైద్యసిబ్బందికి వైద్యాధికారి కొమురం మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈనెల 10న 1 నుంచి 19 ఏండ్ల వారు ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగించేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, పేరూరు పీహెచ్‌సీ హెచ్ఈవో పాయం వేణుగోపాల కృష్ణ, హెల్త్‌సూపర్ వైజర్లు కోటిరెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 7 : ఏటూరునాగారం మండలకేంద్రంలో ఈ నెల 10, 11వ తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని భద్రాచలం డివిజన్ మాజీ నాయకుడు గ్యానం వాసు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా టేకుల శివశంకర్, కార్యదర్శిగా బంటు చరణ్, ఉపాధ్యక్షులుగా శరత్‌కుమార్, యోగి, సహాయ కార్యదర్శిగా రత్నం వరుణ్, సభ్యులుగా చరణ్, నిఖిల్, జోస్‌ను ఎన్నుకున్నారు.

దేవాదుల మోటర్లతో గోదావరి నీటి పంపింగ్

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 7 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని 5 మోటర్లతో గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతోంది. శుక్రవారం ఫేస్ 2 లోని ఒకటి ఫేస్ 3 లోని నాలుగు మొత్తం 5 మోటర్ల ద్వారా 1414 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం 79.35 మీటర్లకు చేరుకుంది. బరాజ్‌కు ఎగువ నుంచి 3 వేల 100 క్యూసెక్కుల వరద వస్తుండటంతో ఒక గేటును పైకి లేపి ఉంచడంతో దిగువకు 1486 క్యూసెక్కుల నీరు వెళ్తుంది.

సంచార జాతిపై దాడి అమానుషం

ములుగురూరల్, ఫిబ్రవరి 7 : నిజామాబాద్‌లో సంచార జాతి కుటుంబంపై జరిగిన దాడి అమానుషమని సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బాణా రాజ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంచార జాతుల రక్షణకు ఎస్సీ, ఎస్టీ లాంటి చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ ఉప కులాలకు న్యాయం చేయాలి

ములుగురూరల్, ఫిబ్రవరి 7 : ఎస్సీ ఉప కులాలకు న్యాయం చేయాలని ములుగు జిల్లా గోసంగి కుల ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేశ్ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ ఉప కులాలకు గర్తించినందుకు వర్గీకరణను స్వాగతిస్తున్నామని తెలిపారు. మాల మాదిగ కులాల తరువాత అధిక జనాభా ఉన్న గోసంగి కులాన్ని కేవలం 23.351 జనాభాగా చూపించడం బాధకరమన్నారు. ఎస్సీ ఉప కులాలనికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 2024 జనాభా లెక్కల ప్రకారం గోసంగి కులానికి న్యాయం చేయాలని అన్నారు.

తీన్మార్ మల్లపై పోలీసులకు ఫిర్యాదు

రేగొండ, ఫిబ్రవరి 7 : రెడ్డి కులస్తులపై తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం రెడ్డి సంఘం నాయకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలో రెడ్డి సంఘం నాయకులు సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించిన అనంతరం నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంతో పాటు మల్లన్నపై కేసు నమోదుకు ఫిర్యాదు చేసినట్లు రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి తెలిపారు. బీసీ గర్జన సభ సందర్భంగా రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా కులం పేరుతో దుషించాడని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. నాయకులు చంద్రారెడ్డి, లింగారెడ్డి ఉన్నారు.

నులి పురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రేగొండ, ఫిబ్రవరి 7 : నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒకరూ భాగస్వాములు కావాలని రేగొండ వైద్యాధికారి హిమాబిందు అన్నారు. 10వ తేదీ నుంచి నిర్వహించే నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదట అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 11వ తేదీన ఇల్లిల్లూ తిరుగుతూ మందులు పంపిణీ చేస్తామన్నారు.

కాళేశ్వరంలో చోరీ

మహదేవపూర్ (కాళేశ్వరం), ఫిబ్రవరి 7: మండలంలోని కాళేశ్వరం గ్రామ సమీపంలో శుక్రవారం ముంగి శ్రీనివాస్ ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. కాళేశ్వరం సమీపంలో ఇప్పలబోరులో ముంగి శ్రీనివాస్ తన ఇంటికి తాళం వేసి వేరే ఉంటున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి రూ.పది వేలు ఎత్తుకెళ్లారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపాడు.

జాతీయ రహదారి కోసం కన్నెపల్లిలో సర్వే

మహదేవపూర్ (కాళేశ్వరం), ఫిబ్రవరి 7 : మండలంలోని కన్నెపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 353 (మహదేవ్ పూర్ నుంచి సిరొంచ) శుక్రవారం ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించారు. సర్వే పక్రియను భూపాలపల్లి ఆర్డీవో రవి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సర్వేలో తహసీల్దార్ ప్రహ్లాద్, డీటీ కృష్ణ, జాతీ